నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 16 డిసెంబర్ 2025

ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని
సద్వినియోగం చేసుకుంటాను
-9వ వార్డ్ సభ్యులు పందుల రంజిత్ కుమార్

మునుగోడు డిసెంబర్ 15 (నినాదం)
గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగిన సందర్భంగా, మునుగోడు గ్రామపంచాయతీ 9వ వార్డు సభ్యులుగా ప్రజలు అవకాశం ఇచ్చారని వార్డుని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాననీ తొమ్మిదవ వార్డు సభ్యులు పందుల రంజిత్ కుమార్ అన్నారు. వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని, సీసీ రోడ్డు సమస్య డ్రైనేజ్ సమస్య వీధిలైట్ల సమస్య రకరకాల సమస్యలు ఉన్నాయని, ఈ సమస్యలన్నీ తీర్చే దిశగా పయనిస్తానని వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి సేవ చేస్తానని, నన్ను నమ్మి భారీ మెజార్టీతో గెలిపించినందుకు మా వార్డు ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నానని, ఇంత చిన్న వయసులో ఈ అవకాశం ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని నిలబెట్టి వార్డును ఆదర్శ వార్డు గా తీర్చిదిద్దుతానని తెలిపారు. ప్రజా సమస్యలు పరమావధిగా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావిస్తూ పరిష్కారం దిశగా ముందుకు వెళ్తానని. తనకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని రంజిత్ కుమార్ తెలిపారు.

మరణించిన కాటంరాజు
కుటుంబానికి ఆర్థిక సాయం
-అందించిన ఎస్సీ కాలనీ ప్రజలు

మునుగోడు డిసెంబర్ 15 (నినాదం) :
ఈనెల 11 వ తారీకు నాడు గ్రామపంచాయతీ ఎన్నికలు జరగగా మునుగోడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి చేనగోని కాటంరాజు సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలబడ్డాడు అతనిపై కాంగ్రెస్ అభ్యర్థి గెలవగా అప్పటినుండి మనస్థాపానికి గురై ఆదివారం రోజు గుండె నొప్పితో బాధపడుతూ ఆకస్మికంగా మరణించాడు సోమవారం కృష్ణాపురం లోని ఎస్సీ కాలనీ వాళ్లు అందరూ కలిసి ఆ కుటుంబానికి చందాల రూపకంగాను 1 లక్ష 36 వేల రూపాయలు ఆ కుటుంబానికి గ్రామ ప్రజల సమక్షంలో అందించారు. ఎస్సీ కాలనీ ప్రజలు ఇలా చేసినందుకు కృష్ణాపురం గ్రామ ప్రజలు అర్హం వ్యక్తం చేశారు.

అనంతగిరి మండలంలో గెలిచిన సర్పంచులు వీరే..

కోదాడ/అనంతగిరి (నినాదం):
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అనంతగిరి మండలంలో 17 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించారు. మండలం మొత్తం 20 గ్రాములు ఉండగా... ఇందులో అధికారం కాంగ్రెస్ పార్టీ 13 స్థానాలు (కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు, ఏకగ్రీవాలు కలిపి).టిఆర్ఎస్ పార్టీ 5 స్థానాలు సిపిఐ 1 స్థానం, ఒకరు స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు.ఇందులో గెలుపొందిన వారిలో అనంతగిరి నకిరేకంటి వీరభద్రమ్మ (కాంగ్రెస్ పార్టీ రెబల్),ఖానాపురం గ్రామం కంటు లాజర్ (స్వతంత్ర అభ్యర్థి), పాలవరం మట్టపల్లి నరేష్ గౌడ్ (కాంగ్రెస్), చనుపల్లి నల్ల భూపాల్ రెడ్డి (టిఆర్ఎస్), త్రిపురవరం మాదాసు జ్యోతి కృష్ణ (బి ఆర్ ఎస్), అమీనాబాద్ గోపతి లలితమ్మ (టిఆర్ఎస్), కొత్త గోల్ తండా బానోత్ వేణు నాయక్ (కాంగ్రెస్ రెబల్), వెంకట్రాపురం బోల్లికొండ జయరాజు (కాంగ్రెస్), బొజ్జగూడెం తండా గూగులోతు నీలా భాయ్ (టిఆర్ఎస్), శాంతినగర్ వాడ కొప్పుల ఉమా (సిపిఐ), గొండ్రియల కలకొండ లచ్చయ్య (టిఆర్ఎస్), కొత్తగూడెం తేజావత్ వెంకటేశ్వర్లు (కాంగ్రెస్), మొగలాయి కోట లింగం రామ తారక (కాంగ్రెస్ రెబల్), వాయలసీంగారం నందిగామ శ్రీనివాస్ (కాంగ్రెస్), లక్కవరం ఆళ్ల నవ్య(కాంగ్రెస్), వసంతాపురం భూక్య శైలజ (కాంగ్రెస్), పాత గోల్ తండా బానోత్ బాల సుబ్రహ్మణ్యం (కాంగ్రెస్) లు గెలుపొందారు. కాగా కృష్ణాపురం కత్రం జ్ఞానేందర్ రెడ్డి (కాంగ్రెస్) ,అజ్మీర తండా అజ్మీరా శ్రీదేవి (కాంగ్రెస్) పాలవరం తండా భూక్యా నారాయణ (కాంగ్రెస్) లు ఏకగ్రీవం అయ్యారు

సర్పంచ్ ఎన్నికలలో తేలిన ఫలితాలు
-అర్ధరాత్రి వరకు కొనసాగిన ఓట్ల లెక్కింపు

కోదాడ/నినాదం:
రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు హోరా హోరీగా కొనసాగాయి. నువ్వా నేనా అన్నట్టుగా అభ్యర్థులు ఒకరిపై ఒకరు గట్టి పోటీ ఇచ్చారు. అర్ధరాత్రి వరకు కౌంటింగ్ కొనసాగింది.. కొన్ని ఫలితాలు సాయంత్రం 6 గంటలకు వచ్చిన మరికొన్ని ఫలితాలు రాత్రి 11 గంటల వరకు రాలేదు. అధికార పార్టీ కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు దక్కించుకోగా.... ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ గట్టి పోటీనే ఇచ్చింది... సిపిఐ సిపిఎం కూడా తమ ఉనికిని చాటాయి..... కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 120 గ్రామాలలో కాంగ్రెస్ మద్దతుదారులు 67, టిఆర్ఎస్ మద్దతుదారులు 23, సిపిఎం 6 సిపిఐ 4, , టిడిపి,ఇతరులు 20 స్థానాలలో గెలుపొందారు... కొన్ని గ్రామాలలో ఆయా స్థానాలలో వ్యక్తులు బట్టి అన్ని పార్టీలు తమ మద్దతులను ప్రకటించాయి... కొన్నిచోట్ల కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు కూడా అభ్యర్థులకు మద్దతు తెలిపాయి.. కొన్ని గ్రామాలలో అధికార పార్టీ ,ప్రతిపక్ష పార్టీ ల మద్దతుదారుల గెలుపులో టిడిపి వామపక్షాలు కీలక పాత్ర పోషించాయి.

మదర్స్ ల్యాప్ స్కూల్ విద్యార్థులకు
నేషనల్ ఫస్ట్ రన్నర్ అప్ అవార్డు

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 15 (నినాదం):
బెంగళూరులోని అలయన్స్ యూనివర్సిటీలో నిర్వహించిన నేషనల్ లెవల్ ఇంటర్-స్కూల్ టెక్ ఛాంపియన్ షిప్ లో వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారు.10 ప్రాజెక్టులతో పాల్గొన్న ఈ పాఠశాలవిద్యార్థులు నేషనల్ ఫస్ట్ రన్నర్-అప్ అవార్డు తోపాటు రూ.10,000 నగదు బహుమతిని గెలుచుకున్నారు. విజేతలుగా 9వ తరగతి విద్యార్థులు మోక్ష,థాన్విక నిలిచారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్, గైడ్‌టీచర్లు ఫిర్దౌస్, రతన్ లు విద్యార్థులతో కలిసి పాల్గొని పూర్తి సహకారంఅందించారు.ఈ పోటీలలో అన్ని రాష్ట్రాల ప్రముఖ పాఠశాలలు పాల్గొని ప్రదర్శనలు ఇచ్చాయి.విద్యార్థులు విజయం సాధించ డంతో వారి తల్లిదండ్రులు, పాఠశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు అభినందిస్తున్నారు.

పక్షపాతం ఉన్నోడూ ప్రజా నాయకుడు కాలేడు

ఎన్నికైన ప్రజాప్రతినిధులను అవమానిస్తే..ప్రజలే అంతు చూస్తారు
వేణు యాదవ్ గెలిస్తే గ్రామ ప్రతిష్ట పెరుగుతుంది
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 15 (నినాదం): పక్షపాతం ఉన్నోడు ప్రజా నాయకుడు కాలేడని, ఎన్నికైన ప్రజా ప్రతినిధులను అవమానిస్తే ప్రజలే అంతు చూస్తారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మూడో విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా అడ్డాకల్ మండలం బలీదుపల్లి, కమ్మనూర్, చిన్న మునుగాల్ చెడు, పెద్ద మునగాల్ చెడు, పొన్నకల్ గ్రామాల అభ్యర్థులు వేణు యాదవ్,మునగాల లక్ష్మి, పాలెం శ్రీనివాసులు, ఎం.వెంకటేష్, మహమూద్ ల తరపున నిరంజన్ రెడ్డి విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ నాయకులు అధికారం చేజిక్కించుకోవడానికి భూమి, ఆకాశం తెచ్చి మీ ముందు పెడతాం అని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను నానాగోస పెడుతున్నారని విమర్శించారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో గ్రామ అభివృద్ధి కుంటుపడిం దని, రైతులకు సాగు, తాగు నీరు, కరెంట్, ధాన్యానికి బోనస్ లేక రైతులు అప్పుల పాలయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాలను పట్టణాలతో సమానంగా అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ దేనని, పల్లెలలో పరిశుభ్రత, పచ్చదనం కోసం రూ.10లక్షలతో ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ ఏర్పాటు చేసి పారిశుద్ధ కార్మికులను నియమించి మొక్కలు నాటి వైకుంఠ ధామాలు నిర్మించి అభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. నేడు ట్రాక్టర్లలో డీజిల్ పోయించే దిక్కు లేక గ్రామాలు దుర్గంధంగా తయారయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రతిష్ఠను కెసిఆర్ పెంచాం ని, సంక్షేమ పథకాలు రైతు బంధు, మిషన్ భగీరథ, కెసిఆర్ కిట్టు, కంటి వెలుగు, 24గంటల కరెంట్ అమలు చేసి దేశంలోనే చరిత్ర సృష్టించారని కొనియాడారు. సంక్షేమ పథకాలకు కత్తెర వేసిన కాంగ్రెస్ పార్టీని నిలదీయాలని,ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను మహిళకు రూ.2500, వృద్ధులకు రూ.4000, వికలాంగులకు రూ.6000, రైతు కూలీలకు రైతు భరోసా, ఆటో కార్మికులకు రూ.12000,కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా బరోసా, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రైతు బీమా, రైతు భరోసా, రైతు రుణ మాఫీ ఎక్కడని నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేస్తే కెసిఆర్ కు వేసినట్లే అని ఆయన అన్నారు. బలీదుపల్లే అభ్యర్థి వేణు యాదవ్ ఉన్నత విద్యావంతుడని, ఉద్యమకారుడని, నీతి నిజాయితీ కలిగిన ప్రజాసేవకుడని, ఆయనను గెలిపిస్తే గ్రామ ప్రతిష్ట పెరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఊరు పేరునే ఇంటి పేరుగా మార్చుకొన్న పొన్నకల్ మహమూద్ ఉద్యమకారుడని, ఉరికి సేవ చేసే వ్యక్తిని సర్పంచిగా గెలిపించాలని కోరారు.కెసిఆర్ సుపరిపాలన మళ్లీ రావాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

స్కీములు లేని స్కాం కాంగ్రెస్ పార్టీని ఓడించాలి
-మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి

స్కీములు లేని స్కాం కాంగ్రెస్ పార్టీని ఓడించాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. పొన్నకల్ బుగ్గ కాలువ కోసం నిరంజన్ రెడ్డి సహకారంతో రూ.100కోట్లతో ఘనపూర్ నుండి కాలువ తెచ్చి నీళ్లు ఇచ్చామని, ఇప్పుడు జీవనదిగా ఉండి రైతులు సుభిక్షంగా ఉన్నారని అన్నారు.ఊరు, ఊరులో చెక్ డ్యాంలు కట్టి 12చెరువులు నింపామని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా బకాయి పడ్డ రూపాయలను ఇచ్చి ఓట్లు అడగాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్.పి.టి.సి రఘుపతి రెడ్డి, మాజీ జెడ్.పి.టి.సి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిపి దయాకర్, నాయకులు దామోదర్ రెడ్డి, శ్రీధర్, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ సందిమల్ల అశోక్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, మాజీ గొర్రెల పెంపుకం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, మార్క్ ఫెడ్‌డైరెక్టర్ విజయ్ కుమార్, ఉంగ్లం తిరుమల్, వేణు గోపాల్, బండారు కృష్ణ, గులాం ఖాదర్ ఖాన్, ప్రేమ్ నాథ్ రెడ్డి, బొబ్బిలి ప్రేమ్‌కుమార్, సుధాకర్, వెంకటేష్ గౌడ్, స్టార్ రహీమ్, ఇమ్రాన్, జోహెబ్ హుస్సేన్, అరిఫ్, డాక్టర్ డ్యానియల్,పెద్దముక్కుల రవి, నందిమల్ల సుబ్బు, మంద రాము, సూర్య వంశం మునికుమార్, అనపటి రాము, గ్రీన్ యాడ్స్ యూసుఫ్,అలీమ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు

రాబోయేది బిఆర్ఎస్ ప్రభంజనమే

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 15 (నినాదం) రాబోయేది బీఆర్ఎస్ ప్రభంజనమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన వనపర్తి మండలంలోని బిఆర్ఎస్ బలపరిచిన 12 మంది సర్పంచులు, వార్డు సభ్యులను సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.అధికార పార్టీ అరాచకాలకు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి వీరోచితంగా పోరాడిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీపై ఉన్న వ్యతిరేకత ఈ ఎన్నికలలో ప్రస్ఫుటించిందని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టమైందని అన్నారు. గెలిచిన సర్పంచులు కష్టపడి పని చేసి ప్రజల మన్ననలు పొందాలని విజ్ఞప్తి చేశారు. రాబోవు ప్రభుత్వంలో అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేస్తాం

కరీంనగర్, డిసెంబర్ 15(నినాదం):
మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను అత్య ధికంగా గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం రోజున బిఆర్ఎస్ జిల్లా క్యాంప్ కార్యాలయం మానకొండూర్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు తో కలసి మాట్లాడుతూ, బీఆర్ఎస్ అభ్యర్థులను తిరస్కరించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ గెలిచిన అభ్యర్థులను బెదిరిస్తున్నారని రసమయి ఆరోపించారు. బెదిరింపు చర్యలు మానుకోవాలని,ఎమ్మెల్యేబూతు పురాణం మానుకోవాలని, సత్యనారాయణ ఎక్కడికి ప్రచారం కు వెళ్లిన అక్కడ కాంగ్రెస్ మద్దతూ దారులు ఓడిపోయాడు, మేజర్ గ్రామ పంచాయతీ లలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారాని, కవ్వంపల్లి పద్ధతి మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటీసి శేఖర్ గౌడ్, పార్టీ అధికార ప్రతినిధి శతరాజు యాదగిరి పాల్గొన్నారు.

సీతారామపురంలో ఉద్రిక్తత..
ఎన్నికల అధికారిని గదిలో బంధించిన గ్రామస్థులు

కోదాడ/చిలుకూరు (నినాదం):
ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ను గ్రామస్తులు బంధించిన ఘటన సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం సీతారామపురంలో జరిగింది. వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే ఉప సర్పంచ్ పేరు ప్రకటించారనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు సదరు ఆర్వోను నిలదీశారు. ఇదే క్రమంలో అధికారి బయటకు వెళ్లకుండా పంచాయతీ కార్యాలయం గేటుకి తాళం వేసి బంధించారు గ్రామస్తులు. ఆదివారం రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. కాగా కొన్ని చోట్ల పోలింగ్ ఆలస్యంగా జరిగింది. ఆ ప్రాంతాల్లో ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. ఇవాళ ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. అయితే, సీతారామపురంలో వార్డు సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే నేరుగా ఉప సర్పంచ్ గా పలానా అభ్యర్థిని ఎన్నుకున్నారు అని ఆర్వో ప్రకటించేశారు అని ఆరోపిస్తున్నారు.. వార్డు సభ్యులుగా ఉన్న వారికి కనీస సమాచారం ఇవ్వకుండా, ఎటువంటి ప్రక్రియ చేపట్టకుండానే ఉప సర్పంచ్ ని ఎలా ప్రకటిస్తారని వార్డు సభ్యులు, గ్రామస్తులు ఆందోళనకు దిగారు.ఆర్వో నాగరాజుతో వాగ్వాదానికి దిగారు. ఆగ్రహంతో పంచాయతీ కార్యాలయంలోనే ఆయనను ఉంచేసి గేటుకి తాళం వేశారు. రంగంలోకి దిగిన పోలీసులు, పెద్ద మనషులు వారికి నచ్చ చెప్పారు.

బ్యాలెట్ పేపర్లను ఆర్వోలు తప్పనిసరిగా తనిఖీ చేయాలి

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 15 (నినాదం) పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసేటప్పుడు బ్యాలెట్ పేపర్లను ఆర్వోలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మూడో విడత గ్రామపంచా యతీ ఎన్నికలు ఈనెల 17న పానుగల్, శ్రీరంగాపూర్, వీపనగండ్ల, పెబ్బేరు, చిన్నంబావి మండలాల్లో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ పానగల్, శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలాల్లో పర్యటించారు. పానగల్ ఎంపీడీవో కార్యాల యంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య ఆర్వో లతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థుల గుర్తులు అన్ని ఉన్నాయో లేదో చెక్ చేసిన తర్వాతే సిబ్బందికి పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ బయట అతికించే ఫారం 9 వివరాలు సక్రమంగా రాసి అతికించాలన్నారు. ఈ రెండు విషయాల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఏమైనా పొరపాట్లు జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జాగ్రత్తగా పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని, అంతేగాని పొరపాట్లకు మాత్రం తావు ఇవ్వొద్దని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించే సమయంలో అభ్యర్థిని లేదా వారి ఏజెంట్ ను మాత్రమే అనుమతించాలని, వారితో ఏలాంటి మొబైల్ ఫోన్ ను అనుమతించడానికి వీల్లేదని తెలిపారు.

పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ స్థలాల పరిశీలన
పానగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని సర్వవర్గ కమ్యూనిటీ హాల్, పెబ్బేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణల్లో మంగళవారం పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కొరకు చేయనున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి గందరగోళం లేకుండా పోలింగ్ సామాగ్రి పంపిణీకి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బృందాలు, గ్రామ పంచాయతీల వివరాలతో రూట్ల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిబ్బంది సంఖ్యకు అనుగుణంగా టెంట్లు, భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఒంటిగంట కల్లా సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు బయలు దేరి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.మూడో విడతలో పోలింగ్ జరగనున్న ఐదు మండలాల్లో డిసెంబర్ 15వ తేదీ సాయంత్రం5 గంటల నుంచి ఎలాంటి ప్రచారం కానీ, ఓటర్ స్లిప్పుల పంపిణీ కానీ చేయడంజరగవద్దన్నారు. ఈ రెండు రోజుల్లో మద్యం, ధన ప్రభావం కనిపించకుండా చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. పానగల్, శ్రీరంగాపూర్, పెబ్బేర్ మండలకేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్‌పోలింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ పూర్తిగా స్వేచ్ఛగా,నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫారం14 దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సిబ్బందిసహకరించాలని సూచించారు. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ, (వోటర్ఐడీ) లేదా మరో గుర్తింపు కార్డు జిరాక్స్ తనిఖీ చేయాలన్నారు. ఓటు వేసిన వారిని ఓటర్ లిస్ట్‌లో నమోదు చేయాలని సూచించారు ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓ లు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

సిఐటియు ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి
-సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు

ఖమ్మం, డిసెంబర్ 15(నినాదం):
ఈనెల 31 నుండి జనవరి 4 వరకు వైజాగ్ లో జరిగే సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు కోరారు.స్థానిక సాయిలీల కోల్డ్ స్టోరేజ్ వద్ద మహాసభల సూచికగా సంఘం ఆలిండియా కమిటీ పిలుపు మేరకు మిర్చి శాఖ ఎగుమతి హమాలీ యూనియన్ సోమవారం ఆధ్వర్యంలో సంఘం జెండా ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేసి వారి సమస్యలను పరిష్కరించేది సీఐటీయూ మాత్రమే నని అన్నారు. కేంద్రప్రభుత్వం కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని ఆరోపించారు.దీనిని రద్దు చేసేందుకు మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.మహాసభల విజయవంతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భూక్య శ్రీనివాస్,బండారు యాకయ్య,త్రీ టౌన్ సిఐటియు కన్వీనర్ యర్రా మల్లికార్జున్, మిర్చి కోల్డ్ ఎగుమతి శాఖ హమాలీ నాయకులు హెచ్ వీరయ్య,హెచ్ వెంకటేశ్వర్లు , రామకృష్ణ,వీరస్వామి, నూకల నాగేశ్వరరావు ,స్వామి భూక్యా సుభద్ర,సైదమ్మ హెచ్ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లిలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

పాలేరు డిసెంబర్ 15 (నినాదం):
నేలకొండపల్లి, మండలంలో ఆదివారం జరిగిన రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.మొత్తం 32 గ్రామపంచాయతీలకు గాను మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా రెండు గ్రామ పంచాయతీలలో సిపిఐ(ఎం),ఒక గ్రామ పంచాయతీలో ఇండిపెండెంట్ అభ్యర్థి,18 గ్రామపంచా యతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు,ఏడు గ్రామపంచాయతీలో మిత్రపక్షాల బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. మండలంలోని అనాసాగరం గ్రామంలో సిపిఐ(ఎం) అభ్యర్థి బొడ్డు రాంబాబు 660 భారీ మెజారిటీతో విజయం సాధించగా మోటాపురం గ్రామంలో ఏలూరు రామారావు 352 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) బలపర్చిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శీలం వెంకటలక్ష్మి, రాజేశ్వరపురం గ్రామంలో మిత్రపక్షాలు బలపరిచిన బీఆర్ఎస్ అభ్యర్థి దండా రంగయ్య, శంకరగిరితండా గ్రామంలో ధరావత్ సరోజిని,చెరువుమాదారం గ్రామంలో అమరగాని ఎల్లయ్య, ముజ్జుగూడెం గ్రామంలో బొడ్డు వసంత, తిరుమలాపురంతండ గ్రామంలో కమ్మదనపు ప్రవీణ్,కోనాయిగూడెంలో కోటి సైదారెడ్డి, ముజ్జుగూడెం గ్రామంలో బొడ్డు వసంత విజయం సాధించారు.మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచిగా కొత్తపల్లి త్రివేణి,చెన్నారం బట్టపోతుల నాగమణి, మంద్రాజుపల్లి లావూరి కోటేశ్వరరావు, రామచంద్ర పురం దుద్దేల పవన్,బోదులబండ కట్టెకోల నాగార్జున,సుర్దేపల్లి గరిడేపల్లి సుజాత, పైనంపల్లి కుక్కల నరేష్, మంగాపురం తండా ధీరావత్ అశోకురాణి, రాయగూడెం బోయిన వేణు, బుద్ధారం మేళ్లచెరువు సత్యం, కొత్త కొత్తూరు మాలోతు కళావతి, రాజారాంపేట రాయపూడి రామారావు, గువ్వలగూడెం రావెళ్ళ జ్యోతి,సదాశివపురం పాలపాటి సురేష్, భైరవునిపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సర్పంచులుగా విజయం సాధించారు. గెలుపొం దిన విజేతలకు ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకి నివాళులు

కొత్తగూడెం, డిసెంబర్15(నినాదం):
కొత్తగూడెం పట్టణ ఆర్యవై

నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 17
నవంబర్ 2025

పొంగులేటికి ప్రతిపక్షాల పగా

పాలేరు డిసెంబర్ 15 (నినాదం):
ఖమ్మం రూరల్ మండలంలో సిపిఎం పార్టీ హనుయంగా తన బలాన్ని పెంచుకొని స్థానికంగా పాగా వేయటం విశేషం.మంత్రి పొంగులేటి ఇలాకలో కాంగ్రెస్ కు తిరుగులేని స్థానాలు లభిస్తాయి అని ఆ పార్టీ అంచినా వేసినప్పటికీ ఫలితాలు మాత్రం అందుకు తగ్గట్టుగా రాకపోవడం మిశ్రమ ఫలితాలు రావడం తీవ్ర నిరాశను కల్పించినట్లయిది.కాంగ్రెస్ కు వచ్చిన స్థానాల కంటే ప్రతిపక్షాలకు వెళ్లిన గ్రామపంచాయతీలు బలమైనవిగా ఉండటం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తుంది.

పోలింగ్ సమోదైన తీరు
రెండవ,విడత ఆరు మండలాల పరిధిలోని 160 గ్రామ పంచాయతీలకు, 1379 వార్డులకు నిర్వహించిన ఎన్నికలలో 91.21 శాతం పోలింగ్ నమోదయింది.ఉదయం 9 గంటల వరకు 27.78

శాతం,11 గంటలకు,64.32 శాతం,1 గంట వరకు 85.95 శాతం పోలింగ్ నమోదు కాగా, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. వారితో కలిపి మొత్తం ఖమ్మం జిల్లాలో 91.21 శాతం పోలింగ్ నమోదయింది.కామేపల్లి మండలంలో.కామేపల్లి మండలంలో పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఏకగ్రీవంతో సహా.మొత్తం పంచాయతీలు 24 కాంగ్రెస్ 16 గెలుపొందాయి. బిఆర్ఎస్ 6.16 స్థానాల్లో విజయం సాధించారు. టీడీపీ 1 స్థానంలో గెలవడం విశేషం.సిపిఐ మరొక స్థానాన్ని నిలబెట్టుకుంది.

ఖమ్మం రూరల్
మండలంలో 8 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోగా, ఐదు స్థానాల్లో బిఆర్ఎస్, నాలుగు స్థానాల్లో సిపిఎం, రెండు స్థానాల్లో సిపిఐ, మరొకటి ఇండిపెండెంట్ స్థానం గెల్చుకుంది. ముదిగొండ మండలంలో 25 గ్రామ పంచాయతీలకు గాను ఏకగ్రీవం అయినా ఒక పంచాయతీతో కలుపుకొని కాంగ్రెస్ కు 16, సిపిఎం కు 7,టిఆర్ఎస్ 2 స్థానాలలో విజయం సాధించారు.కాంగ్రెస్ పార్టీ ఆశించడం మేరకు ఫలితాలు సాధించలేకపోయింది. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు తమ బలాన్ని యధానంగా కొనసాగిస్తూ తిరుగులేని విజయాన్ని సాధించడం చర్చిని అంశమైంది. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా కూడా స్థానికంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆశించిన మేరకు హస్తం పార్టీ ఆదిత్యాన్ని పూర్తిస్థాయిలో సాధించలేకపోయింది. నేలకొండపల్లి లో ఫలితాలు మిశ్రమంలో లభించాయి. అధికార కాంగ్రెస్ పార్టీ మండలంలో బోల్తా పడింది. ప్రతిపక్ష పార్టీలు బలం పుంజుకున్నాయి. తిరుమలాయపాలెం, కూసుమంచి మండలంలోను హస్తం పార్టీకి ఆశించిన మేరకు ఫలితాలు రాకపోవడం నిరాశ కలిగించింది.ప్రతిపక్ష పార్టీలు తమ బలాన్ని పాలేరు నియోజకవర్గంలో బలంగా నిలిచాయి.

చింతల్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యలపై
పాదయాత్ర చేసిన మహ్మద్ రఫీ

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నినాదం):
చింతల్ డివిజన్ లో గల ఎన్.ఎల్.బి నగర్,రోడ మిస్త్రీ నగర్ "ఏ "ఓల్డ్ చింతల్ లలో గల డ్రైనేజి సమస్యల పై హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం వికాస్, మేనేజర్లు త్రిదేవ్,జాన్సీ,పూజిత తో కలిసి మహమ్మద్ రఫీ గల్లీలలో పాదయాత్ర చేస్తూ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కార్పొరేటర్ కు ప్రత్యేకంగా కేటాయించిన బడ్జెట్ తో వెంటనే ఈ పనులు ప్రతిపాధనలు పంపించి నిధులు మంజూరు చేయిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డివిజన్ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు,యూవజన నాయకులు పాల్గొన్నారు.

జవహర్ నగర్‌ను 3,4 డివిజన్లుగా విభజించండి
- బిజెపి తూర్పు శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్‌కు వినతి
-బిజెపి తూర్పు శాఖ అధ్యక్షుడు జోగారావు

జవహర్ నగర్, డిసెంబర్ 15 (నినాదం): పరిపాలన సౌలభ్యం కొరకు ప్రజల సర్వతో ముఖాభివృద్ధి కి జవహర్ నగర్ ను మూడు లేదా నాలుగు డివిజన్లుగా విభజించాలని జవహర్ నగర్ బిజెపి తూర్పు శాఖ అధ్యక్షుడు కర్లపూడి జోగారావు ఆధ్వర్యంలో సోమవారం జిహెచ్ఎంసి జవహర్ నగర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంతకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కర్లపూడి జోగారావు మాట్లాడుతూ జవహర్ నగర్ లో సుమారుగా లక్ష ఓట్లుగా ఉన్నాయని జనాభా దాదాపుగా రెండు లక్షల పైచిలుకు ఉన్నారని ఇంత జనాభాకు ఓటర్లకు కేవలం రెండు డివిజన్లే ఉండటంవల్ల అనేకమైన పరిపాలనా పరమైన ఇబ్బందులు వస్తాయని, ప్రజలకు పరిపాలనలో తీవ్రమైన ఇబ్బంది కలుగుతుందని అంతేకాకుండా గతంలో ఒక డివిజన్లోని ఓట్లను 28 డివిజన్ల లో ఉండడం వల్ల ఓటు వేసే ప్రజలకు అటు కార్పోరేటర్ గా నిలబడిన అభ్యర్థులకు డివిజన్ అభివృద్ధికి ఆటంకంగా మారతాయని దీంతో అనేక సమస్యలకు గందరగోళానికి దారితీస్తుందని కావున ఇప్పటికైనా ఏ డివిజన్లోని ఓట్లు అదే డివిజన్లో ఉండేటట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . జవహర్ నగర్ ను మూడు లేదా నాలుగు డివిజన్లుగా విభజిస్తే పరిపాలన సజావుగా జరగడానికి ఆస్కారం ఉందని పరిపాలన వికేంద్రీకరణ వల్ల ప్రజలకు పౌర సేవలు అందుబాటులోకి వస్తాయని తద్వారా ప్రజాపాలన చేయడానికి ప్రభుత్వానికి ఎంతగానో వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రూరల్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, వేపుల సన్నీ, అనిల్ గుప్తా, మైపాల్ రెడ్డి, గిరి కత్తుల వెంకన్న, మందుల శ్రీధర్, మల్లికార్జున గౌడ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్ అంగన్వాడీ సెంటర్‌కు
మౌలిక వసతులు కల్పించండి
-కలెక్టరేట్లో వినతి పత్రం సమర్పణ.
-జవహర్ నగర్ బిజెపి ప్రధాన కార్యదర్శి అనిల్

జవహర్ నగర్, డిసెంబర్ 15 (నినాదం): జిహెచ్ఎంసి జవహర్ నగర్ పరిధిలో ఉన్న అంబేద్కర్ నగర్ అంగన్వాడి సెంటర్ కు మౌలిక వసతులు కల్పించాలని అంబేద్కర్ నగర్ బిజెపి ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ గుప్త సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ అంగన్వాడి సెంటర్ బి2 లో మౌలిక వసతులు కరువయ్యాయని అక్కడ ఎలుకలు తిరుగుతున్నాయని చిన్న పిల్లలకు పంపిణీ చేసే ఆహార పదార్థాలు తదితర అంగన్వాడీ వస్తువులు నిల్వ ఉంటాయని, చిన్నపిల్లల వస్తువులు తదితరాలు ఎలుకలు పాడు చేసే పరిస్థితి ఉందని అంగన్వాడి సెంటర్ పరిసరాలు అపరిశుభ్రంగా తయారయ్యాయని ఈగలకు దోమలకు ఆవాసంగా మారిందని ఇకనైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే సెంటర్ పరిసరాలు డ్రైనేజీ లేక అపరిశుభ్రంగా తయారయిందని, తక్షణమే యుద్ధ ప్రాతిపదకన చర్యలు తీసుకొని అంగన్వాడి సెంటర్ ను పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అంగన్వాడి సెంటర్ కు ప్రతిరోజు చెత్త బండ్లను పంపించి శుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని అంగన్వాడి డి డబ్ల్యు ఓ అధికారికి వినతి పత్రం సమర్పించారు.

ఘనంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్
మధుయాష్కి గౌడ్ పుట్టినరోజు వేడుకలు

మహేశ్వరం, డిసెంబర్ 15 (నినాదం): టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. హయత్ నగర్ టీ – నగర్ కాలనీలోని క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ మద్ది చైతన్య రెడ్డి గజ్జి భాస్కర్ పల్లెల శ్రీనివాస్ రెడ్డి మల్లికార్జున్ మధుయాష్కి ఘనంగా శాలువతో సత్కరించినారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో తరలివచ్చి మధుయాష్కి గౌడ్ గారికి శుభాకాంక్షలు తెలిపారు

ఎస్సై ఉద్యోగాన్ని వదులుకున్న పట్టం కట్టని ప్రజలు

10 ఓట్ల తేడాతో ఓటమిని చవి చూసిన మాజీ ఎస్ఐ పులి వెంకటేశ్వర్లు

ఓడిన ప్రజాసేవలోనే ఉంటానంటున్న వెంకటేశ్వర్లు

కోదాడ/రూరల్ (నినాదం): ఎస్సై ఉద్యోగాన్ని వదిలేసుకుని ప్రజాసేవ కోసం సర్పంచ్ ఎన్నికల బరిలో దిగిన వెంకటేశ్వర్లును దురదృష్టం వెంటాడింది. కోదాడ రూరల్ పరిధిలోని గుడిబండ గ్రామంలో ఆదివారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కేవలం పది ఓట్ల స్వల్ప తేడాతో ఆయన ఓటమి పాలయ్యారు. వెంకటేశ్వర్లు ప్రస్తుతం ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ, ఇంకా పదవీకాలానికి ఐదు నెలలు మిగిలి ఉండగానే వీఆర్ఎస్ తీసుకుని ఎన్నికల బరిలోకి దిగారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా తీసుకున్న ఈ నిర్ణయానికి స్థానికంగా మంచి స్పందన లభించినప్పటికీ, చివరికి ఫలితం అనుకూలంగా రాలేదు.మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వెంకటేశ్వర్లుకు మద్దతు ప్రకటించిన నాగయ్య చేతిలో ఆయన ఓటమి చవిచూశారు. స్వల్ప ఓట్ల తేడాతో ఫలితం తేలడంతో గ్రామంలో ఉత్కంఠ నెలకొంది. ఎస్ఐ ఉద్యోగాన్ని త్యాగం చేసి రాజకీయాల్లో అడుగుపెట్టిన వెంకటేశ్వర్లుకు ఇది తీవ్ర నిరాశగా మారింది. అయినప్పటికీ ప్రజల సేవ కొనసాగిస్తానని ఆయన అనుచరులతో పేర్కొన్నట్లు సమాచారం.

అధికారిక అభ్యర్థుల్లో మూడవవంతు ఓటమిపాలు...!

మునగాలలో ప్రజాస్వామ్యం అపహాస్యం...

అక్రమార్కుడిపై ఓ సామాన్యుడి దే పై చేయి..!!

మంత్రి ఉత్తం అధికార ఒత్తిడితో ఫలితం తారుమారు..?

కోదాడ/నినాదం:కోదాడ నియోజకవర్గం లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రత్యక్షంగా టిఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులు గెలవడంతోపాటు పరోక్షంగా టిఆర్ఎస్ సహకరించిన అభ్యర్థులే మెజారిటీగా విజయం సాధించి అధికార కాంగ్రెస్ పార్టీకి పరాభవం చవిచూపారని కోదాడ మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు సోమవారం ఆయన ముఖ్య నాయకులతో కలిసి తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు.. అధికార పార్టీ మద్దతిచ్చిన అభ్యర్థులలో మూడవ వంతు ఓటమి పాలయ్యారని.. అందుకు సంబంధించి ఎమ్మెల్యే విడుదల చేసిన వీడియో క్లిప్పింగులే సాక్షిభూతమని గణాంకాలతో సహా వివరించారు.. గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పై ప్రజల విరక్తిని స్పష్టం చేస్తుందని విమర్శించారు.....

మునగలలో ప్రజాస్వామ్యం అపహాస్యం...

మునగాల గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అపహాస్యమైందని ఓ అక్రమార్కుడిపై అతి సామాన్యుడైన శివాజీ గెలిచినప్పటికీ మంత్రి ఉత్తం తన అధికారాన్ని అడ్డుపెట్టి రిటర్నింగ్ అధికారి పై ఒత్తిడి తెచ్చి ఓటమి పాలైనట్లుగా ప్రకటించటం సిగ్గు చేటు అన్నారు.. ఈ అంశంలో న్యాయం జరిగేంత వరకు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమని.. కోర్టులోనూ తేల్చుకుంటామన్నారు.. నీతి నిజాయితీలకు మారుపేరని చెప్పుకునే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు..... అవినీతికి పాల్పడిన రిటర్నింగ్ అధికారిని సస్పెండ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఇక ఎమ్మెల్యే పై ధిక్కారస్వరం వినిపించి ఎన్నికల్లో అమీతుమీ తేల్చుకుంటామని టిఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులను బుజ్జగించి తిరిగి పార్టీ కండువాలు కప్పేందుకు సన్నద్ధం కావడం శోచనీయమన్నారు.. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణ తొ గరు రమేష్ భూపాల్ రెడ్డి ఎస్కే నయీమ్ శెట్టి సురేష్ పాల్గొన్నారు.

మహదేవపురం ఇండ్ల స్థలాల సమస్యపై
కలెక్టర్ మను చౌదరికి వినతి

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నినాదం):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్వేనెంబర్ 329/2,329/10 లో గల 130 ఎకరాల పట్టాభూమి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో అంటే 2016 వ సంవత్సరం నుండి ప్రభుత్వ భూమిగా పేర్కొన్నారు.ఈ విస్తీర్ణంలో ఉన్న భూమి 1975 లో శాలివాహన బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మహాదేవపురం కాలనీ లేఔట్ గా అప్పటి గ్రామ పంచాయతీ తీర్మానంలో ఆమోదం పొందారు. అప్పటి రేవెన్యూ అధికారులు 1967 సంవత్సరం నుండి అందజేసిన పహాని కాపీలు, రేవన్యూ సంబంధిత పత్రాలతో న్యాయస్థానం హైకోర్టును సంప్రదించారు. అనంతరం మహాదేవపురం వెల్ఫేర్ సొసైటీ కాలనీ యజమానులకు అనుకూలంగా హైకోర్టు న్యాయస్థానం తీర్పునిస్తూ రిజిస్ట్రేషన్, పర్మిషన్లకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి ప్లాట్ యజమాని వారి యొక్క అవసరం నిమిత్తం ప్లాట్ క్రయ విక్రయాల కోసం అలాగే ఇంటి నిర్మాణానికి కావలసిన పర్మిషన్ కోసం న్యాయస్థానాన్ని సంప్రదించడం అనేది చాలా వ్యయ ప్రయాసాలతో పాటు అధిక సమయం పట్టడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సోమవారం ఉదయం మహాదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీవాసులు షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి వారి సమస్యలను తెలియజేసిన వెంటనే సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మహాదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులతో కలిసి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తీసుకెళ్ళి కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి కి వినతిపత్రం అందజేసి త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో పర్యవేక్షింపజేసి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, ప్రసాద్ దుగ్గాల, రామచంద్రారెడ్డి, రంగారావు, జగదీశ్వర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, ప్లాట్ యజమానులు, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ తో తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే ఫిర్యాదులు పరిష్కరించాలి
-ఉప కమిషనర్ జాకియ సుల్తానా

అల్వాల్, డిసెంబర్ 15 (నినాదం) మల్కాజ్గిరి నలుమూలల నుండి వచ్చి ప్రజావాణిలో ప్రజలు అందజేసిన ఫిర్యాదుల పై తక్షణమే అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఉప కమిషనర్ జాకియాసుల్తానా అధికారులకు ఆదేశించారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజావాణిలోమొత్తం 8 పిర్యాదు అందాయని ఉప కమిషనర్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ 2,ఇంజనీరింగ్ 3,వెటర్నరీ 1,ఎలక్ట్రికల్ 1, యు.బి.డి 1,ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను శ్రీమతి జకియా సుల్తానా ఉప కమిషనర్ ఆదేశించారు

దుందిగల్ మున్సిపాలిటీలో వెంటనే ఫాగింగ్ చేపట్టాలి

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నినాదం) :
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వాడలలో దోమల నియంత్రణకు వెంటనే ఫాగింగ్ చేపట్టాలని ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుందిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన కమీషనర్ వెంకటేశ్వర్ నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల బెడద కారణంగా ప్రజలు విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో తీవ్రంగా బాధపడుతున్నారని తెలిపారు. దుందిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో ఎస్‌టీపీ సంపు నిండిపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి పారుతుండటంతో దుర్వాసనతో పాటు ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోని ఫాగింగ్‌తో పాటు శుభ్రత చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో దుందిగల్ మాజీ ఎంపీటీసీ బండారి మహేష్, ఆకుల ప్రేమ్ పటేల్, దొంతి మహేష్ ముదిరాజ్, లద్దిపీర్ల ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామాగ్రి కేటాయించిన ప్రకారం సమర్థవంతంగా పంపిణీ చేయాలి
-అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 15 (నినాదం) 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు ఎన్నికల సామాగ్రి కేటాయించిన ప్రకారంగా సమర్థవంతంగా పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన అధికారులు, సిబ్బంది నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 3వ విడతలో భాగంగా ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్ నగర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్, పోలీస్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందన్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు.

అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ అధికారిగా నంది రవీందర్

Ast DOP కార్యాలయాన్ని ప్రారంభించిన విశ్రాంత సురేందర్

ఉమ్మడి ఆదిలాబాద్, డిసెంబర్ 15(నినాదం) :
బట్టుపల్లి గ్రామం కాగజ్ నగర్ మండలంలో యశోదమ్మ శంకరయ్యలకు పుట్టిన నంది రవీందర్ చిన్నతనం నుంచి మంచి ఉన్నతి సాధించాలనే ఆకాంక్షతో డిగ్రీ వరకు ప్రభుత్వ కళాశాలలో నే చదువు పూర్తి చేసి న్యాయశాస్త్ర విభాగం లో నాగార్జున యూనివర్సిటీ నుంచి పట్టా పొందారు . మొదటగా ఆదిలాబాద్ న్యాయస్థానం లో సంవత్సరం పాటు న్యాయవాదిగా పనిచేశారు అనంతరం ఆసిఫాబాద్ లో ఎనిమిది సంవత్సరాలు సేవలందించారు . 2012 పోలీస్ రిక్రూట్మెంట్ లో మొదటి ప్రయత్నం లోనే ఉద్యోగం సాధించి అందర్నీ ఔరా అనిపించారు . మొదటగా ఉట్నూరు , గోదావరిఖని లో ఉద్యోగం చేసి మంచిర్యాల కి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్ 2 గా పదోన్నతి పొంది 2024 లో బదిలీ పై వచ్చారు. ప్రస్తుత భారతీయ నాగరిక సురక్ష సంహిత 20-23 చట్ట ప్రకారం ప్రతి జిల్లాకి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పదవులు ఏర్పాటు చేశారు అందులో భాగంగా ఆదిలాబాద్,ఆసిఫాబాద్,నిర్మల్ ,మంచిరియాల్ జిల్లాలకు (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా) కి ఎటువంటి ఆపేక్షలకు లొంగకుండా నిజాయతిగా చిత్తశుద్ధితో అక్రమార్కులకు శిక్షలు పడేలా చేయడంలో మేటిగా నిలిచిన రవీందర్ సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం నంది రవీందర్ ని ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ గా ఎంపిక చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మారుమూల గ్రామం నుంచి ఉమ్మడి జిల్లా ఆధికారిక ఎంపిక కావడంతో బట్టుపల్లిలో సంబరాలు చేసుకుంటున్నారు . మంచిర్యాల న్యాయస్థాన ఆవరణ లో కొత్తగా ఏర్పాటు చేసిన అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కార్యాలయాన్ని నంది రవీందర్ దంపతులు శాస్త్రోక్తంగా వేద పండితులచే పూజలు నిర్వహించిన అనంతరం రవీందర్ నూతన భాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా హాజరైన విశ్రాంత డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ తెలంగాణ ఎం సురేందర్ రిబ్బెన కత్తిరించి కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి %ూర్ స్రా% అజయ్ , ప్రముఖ వైద్యులు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబెర్ డా,,యెగ్గన శ్రీనివాస్ ,ప్రముఖ న్యాయవాది న్యాయవాది ఆకుల రవీందర్ , సల్ల నరేష్, ప్రాసిక్యూషన్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు